
శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

కోదండరామ శతకము







సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050005831


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

రామచంద్ర పరబ్రహ్మణేనమః

శ్రీ కోదండరామ శతకము



[illegible]

పాణ్యం లక్ష్మీనరసింహయ్యగారు

ఉయ్యాలవాడ

1938

రామవిలాస ముద్రాక్షరశాల, కర్నూలు.

—:0:—

వెల 0-8-0

శ్రీగణేశాయ నమః

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

సీ॥ శ్రీమదహోబల । స్వామినారాధించి ।
విఘ్నేశు నెంతయు । వినుతిఁ జేసి ।
శారదాదేవికి । సాష్టాంగ మొనరించి ।
గురువుల కంజలిఁ । గదుఱుపఱచి ।
వ్యాసవాల్మీక్యాది ! వరకవీంద్రులఁ గొల్చి ।
యాంధ్రకవీంద్రుల । నభినుతించి ।
నేఁటికవీశ్వర । కోటి నెంతయు మ్రొక్కి ।
కుకవుల మదిలెక్కఁ । గొనక తెగడి ।
తే॥ గీ॥ తల్లిదండ్రుల మదిలోనఁ । దలఁచి పద్య ।
శతక మర్పించెద నుభక్తి । సమ్మతించి ।
శాశ్వతానందపదవినో । సంగవయ్య ।
ధరణినుయ్యాలవాడకో । దండ రామ ॥ 1

సీ॥ శ్రీరమ్యగుణధామ । శృంగారజితకామ ।
కారుణ్యసీమరా । క్షసవిరామ ।
రాజలలామమా ! ర్తాండవంశాంబుధి ।
సోమ దాక్షాయణీ । స్తుత్యనామ ।
మానిలాపరభక్త । మానసాంబుజతిగ్మ ।
ధామ శత్రుగ్రసం । గ్రామభీమ ।
యతిలోకహృదయావి । హారాభిరామభూ ।
తనయాప్రమోదసం । ధానధామ ।
గీ॥ నవ్యనీలాంబుదశ్యామ । నన్నుఁ బ్రేమ ।
మోదములోసంగుచును దయా । స్ఫూర్తినోమ ।
భక్తి నినుఁ గొల్తు నెపుడు కై । వల్యధామ ।
ధరణినుయ్యాలవాడకో ! దండ రామ ॥ 2

సీ॥ తగతగమగరాల । బిగిబిగికడుదూల
సొగసగుతగుసిగ । సొమ్ముతోడ
పలుకుపలుకున తేనె । లొలుకుచుగులికెడి
మొలకనవ్వులముద్దు । మోముతోడ
చెలువగుకలువరే । కులనిగ్గుదులకించు
కలుములీనెడువాలు । గనులతోడ
క్రొక్కారునీరుదా । రులబారుసిరితారు
మారొనర్చెడిమేని । సౌరుతోడ
తే॥గీ॥ వలిపెముగుపచ్చపట్టుదు । వ్వలువతోడ
విరులదనరారుమురిపెంపు । సరులతోడ
నెదనువదలకనిల్వఁగో । రెదనుదేవ
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 3

సీ॥ ఔకుమూలాంబకు । నరయఁగఁతూర్పునఁ
గరమురెండామడఁ । బరగునెద్ది
వినుతమహానంది । కినిదక్షిణంబునఁ
బరగమూడామడ । వరలెనెద్ది
శ్రీమదహోబల । స్వామికిపశ్చిమం
బునను రెండామడ । దనరెనెద్ది
కడుపవిత్రంబైన । గండికోటకును,త్త
రమునరెండామడఁ । గ్రాలెనెద్ది
తే॥గీ॥ యట్టిపావనమైనయు । య్యాలవాడ
పురమునీకునునాకుఁగా । పురముగల్గి
నన్నుఁజేపట్టకుండుట । న్యాయమగునె
ధరణినుయ్యాలవాడకో । దండరామా॥ 4

సీ॥ హరిభక్తికలితుండు । నరసింహభట్టాభి
ధానుండు మత్ప్రపి । తామహుండు
వేదాంతవేత్తయై । వెలసెనోబులభట్ట
నాముండు నాదుపి । తామహుండు
స్మార్తధర్మజ్ఞుఁడై । జగతిలక్ష్మీపతి
నాఁబ్రసిద్ధివహించె । నాదు తండ్రి
ప్రజ్ఞాన్వితుఁడు సుబ్బ । రామాహ్వయుండన్న
యనుజుండు వాసుదే । వాఖ్యశాలి
తే॥గీ॥ సుగుణనికరంబమా కుటుంబ । సుబ్బమాంబ
భవ్యకౌండిన్యగోత్రసం । భవుఁడ నేను
పేరలక్ష్మీనృసింహుఁడ । వినతి సేతు
ధరణినయ్యలవాడ । కోదండరామ 5

సీ॥ వామాంకతలమునఁ । బ్రమదంబుఁగొలుపుచు
సీతయాసీనయై । చెలఁగుచుండ
నగ్రభాగంబున । నాంజనేయుఁడుభక్తి
నంచితంబుగను సే । వించుచుండ
వెనుకప్రక్కననిల్చి । వేడ్కలక్ష్మణుఁడు శ్వే
తాతపత్రముఁబట్టి । యలరుచుండ
నిరుపార్శ్వములనిల్చి । భరతశత్రుఘ్నులుం
వింజామరలుఁబట్టి । వీఁచుచుండ
తే॥గీ॥ గోణముల భానుజప్రము । ఖులుభజింప
భాసురంబుగ మధ్యసిం । హాసనమునఁ
గొలువుఁ గైకొనిన్నాడఁ । గొలుతు దేవ
ధరణినయ్యలవాడకో । దండరామ 6

సీ॥ నీమీఁదిభక్తిచే । నిఖిలకష్టములోర్వ
ప్రహ్లాదుఁడనుఁగాను । పరమపురుష
నీ మహాత్మ్యముఁ దెల్ప । రామాయణము వ్రాయ
వాల్మీకినేఁగాను । భవ్యచరిత
నీదుకార్యమునకై । నిజతనువర్పింప
నేజటాయువఁగాను । నిగమవేద్య
నిన్నుఁగూర్చితపంబు । నిష్ఠతోసలుపంగ
నేధ్రువుండనుగాను । నిర్మలాత్మ
తే॥గీ॥ నీపదద్వంద్వమెదనెప్డు । నిలిపికొలువ
నాంజనేయుఁడఁగానుద । యార్ద్రహృదయ
నేరమెంచకగావనీ । భారమయ్య
ధరణినుయ్యలవాడకో । దండరామ । 7

సీ॥ ఎపుడునీరూపంబు । నీక్షించుమందువా
కన్నులన్యంబులేఁ । గాంచఁగడఁగు
ననిశంబునీకథల్ । వినుచుండుమందువా
వీనులన్యంబులే । వినఁగడంగు
సతతంబునీపూజ । సలుపుమటందువా
చేతులన్యంబులే । సేయఁగడఁగు
కడఁగినీనామమె । ప్పుడుఁబల్కుమందువా
జిహ్వయన్యములేవ । చింపఁగడఁగు
తే॥గీ॥ నేమిసేయుదునాగతి । యిట్టులయ్యె
నిన్నుఁజేరెడిమార్గంబు । నీవచూపి
దయనురక్షింపకున్న నేఁ । దాళగలనె
ధరణినుయ్యలవాడకో దండరామ ౮

మత్తేభవిక్రీడిత గర్భసీసము.

సీ॥ సుగుణరత్నాకర । శుభ్రకీర్తినికరా
ఘోరారినాశంక, రాఁరమేశ
దివ్యమణిసంకాశమ, హేమజ్వలాభరణాస
న్మౌనీంద్రిసంరక్ష । నాగ్రనరేంద్ర
ప్రగణనాతీతసు । భక్తభాగ్యఫలకా
కల్యాణసంధాయ, కాపరాత్మ
కరణశాంతారివి । కారకల్పితనయా
పాంచప్రభావోద । యాముకుంద

తే॥గీ॥ దేవతాకోటికోటీర । దివ్యరత్న
రాజరోచిఃప్రకాండనీ । రాజితాంఘ్రి
పంకజద్వంద్వనిను । గొల్తుభావమంను
ధరణినుయ్యాలవాడ కో । దండరామ॥ 1

ద్విపదగర్భిత సీసము

సీ॥ నియతధర్మాచార । నిరుపమాకార, ప్రి
యమునిసత్కార, వీ । రాధివీర
సువిధనవీజితేంద్ర । సుఖితమౌనీంద్ర, భు
వనయశసాంద్ర, భూ । పాలచంద్ర
ప్రవిమలగుణాధిర । రక్షఃపరిహార, ప
వనజమందార, భ । వ్యప్రచార
మనసిజరూపసం । భగ్నేశచాప, ను
ఃనిగమాలాప, జా । నపదీప

తే।గీ॥ యతివారణ్యద సమ హీన భావ
విబుధజనహృద్యపరమార్గ । వేదవేద్య
భవ్యగుణశీలనన్నేలు । భక్తపాల
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 2

సీ॥ వైకుంఠపురి దివ్య | వైభవోన్నతభోగ |
పరుఁడవైననుఁబ్రోవ | మఱచినావొ |
విధివిరామములేక | వేధింపుచుండఁగ |
వేసటఁగల్గిపో | విడచినావొ |
కలుషంబులొనరించు | కలికాలమిదియంచు |
బూనిభక్తులఁబ్రోవ | మానినావొ |
ఘనభక్తినెవరైనఁ | గదలనీయకకడు |
సిరముగాబంధింపఁ | జిక్కినావొ |
తే॥ గీ॥ యెంతవేడిననీకిసు | మంతయైనఁ |
గరుణరాకుండుటకునేమి | కారణంబొ |
తెలియఁగారాదునుంతయు | దేవదేవ |
ధరణినుయ్యాలవాడకో | దండరామా ॥ 3

సీ॥ కోపమానేఁజేయు | పాపమానీదయఁ |
జూపుమాయనివేడ | సుజనవినుత |
భారమాలేక వి | చారమా నీకింత |
వైరమా నను బ్రోవ | శ్రీరమేశ |
పంతమాయింతరా | ద్ధాంతమాసంసార |
చింతమాన్పుమటన్న | చిద్విలాస |
కష్టమాదరిఁజేర్ప | నష్టమాలేకయా |
రిష్టమానీకిది | శ్రీనివాస |
తే॥గీ॥ నీచమాదయఁజూచుట | నిర్మలాత్మ |
యాచనాభంగమనురూప | మాధవేశ |
యేలదయరాదు నేనింకఁ | దాళఁజాల |
ధరణినుయ్యాలవాడకో | దండరామా ॥ 4

సీ॥ విశ్వేశ నిన్ను సే ♦ వింపని కరంబులు
కరములా యవి పట్టు ♦ కార్లు గాక
శోభనాకారని ♦ జూడని కన్నులు
కన్నులా భల్లాత ♦ కములు గాక
యనఘాత్మ నీ కథల్ ♦ విననట్టి శ్రవణముల్
శ్రవణంబులా కొండ ♦ గవులు గాక
యోంకార రూపని ♦ వర్ణింపని జిహ్వ
జిహ్వయా యది పాత ♦ చెప్పు గాక
తే॥గీ॥ పరమపూరుష నిన్నుఁ గొ ♦ ల్వని మనుజుఁడు
మనుజుఁడా వాఁడు మోడగు ♦ మ్రాను గాక
జానకీరామ దేవతా ♦ సార్వభౌమ
ధరణిని య్యాలవాడ కో ♦ దండరామా ॥ 5

సీ॥ కామాదిదుష్టరా ♦ క్షసనికాయము నెల్లఁ
జెండాడఁగల దక్షుఁ ♦ డుండు లేఁడో
భక్తిమార్గంబునఁ ♦ బాపముల్ తొలఁగింపఁ
బండితుండగు భర ♦ తుండు లేఁడో
యీ మనుజారుల నెల్ల ♦ నిలఁ దెగటార్చెడి
భుజశాలి శత్రుఘ్ను ♦ మూర్తి లేఁడో
సంసారవార్ధిని ♦ స్తరణంబొనర్పఁగ
నుత్తముండాంజనే ♦ యుండు లేఁడో
తే॥గీ॥ దయనుఁ బాలింపఁ దల్లిసీ ♦ తమ్మ లేదో
భయముతోఁ జెనుగంపెడు ♦ బలగమున్న
దండి నీదయ లేకున్నఁ ♦ దాళఁగలనె
ధరణిని య్యాలవాడ కో ♦ దండరామా ॥

సీ॥ కాశీగయాప్రయా ♦ గలకేగఁగాఁలేను
బుణ్యతీర్థములందు ♦ మునుగలేను
బ్రహ్మసూత్రార్థముల్ ♦ భావింపగాలేను
విబుధులభక్తిసే ♦ వింపలేను
స్వకులధర్మశ్రేణి ♦ జరియింపగాలేను
చిత్తశుద్ధిగపూజ ♦ సేయలేను
ఘనపుణ్యకార్యముల్ ♦ గావింపఁగాలేను
జపతపోవ్రతములు ♦ సలుపలేను
తే॥గీ॥ దీనజనరక్షణానాకు ♦ దిక్కుశివ
పాపకర్ముఁడనీపాలఁ ♦ బడితిదేవ
యెటులనన్నుద్ధరింతువో ♦ యోశివోత్రివ
ధరణినుయ్యాలవాడకో ♦ దండరామా ॥ 7

సీ॥ నీసేవసంసార । నిమ్నపారావార
ఘోరపయోనిమ । గ్నులకునావ
నీపొందుమర్గుణ । నికరపీడాకర
వ్యాధులకెల్లవై । ద్యనముందు
నీపేరుఘనశాకి । నీఢాకినీత్యాది
గ్రహగణంబులకుఫి । రంగిబారు
నీపాదపుదుష్కృత । నిబిడభీష్మాటవీ
శ్రేణులకెల్లకా । ర్చిచ్చుకోవు
తే॥గీ॥ నీజపంబాధిచయానళి । నీద్వీపంబు
నీదుభక్తియెయిూషణ । నిగళముక్తి
భక్తజనపాలజానకి । ప్రాణలోల
ధరణినుయ్యాలవాడకో । దండరామా ॥ 8

సీ॥ పుట్టినిల్పియుడంగు । నట్టిప్రపంచ వి
లాసంబునీదుటా । కీసినీమ
అతివిశాలంబుగ । వ్యాపించినయట్టి
భూనభోంతరమెల్ల । బౌనుహాలు
ఉదయాస్తమయముల । నొప్పెడిభానుండు
వెలిఁగయుడంగెడి । పెద్దలెటు
సకలపట్టణనదీ । సాగరారామాద్రి
కూటాద్రిదృశ్యంబు । లాటసీను
తే॥గీ॥ లహహా నవరసభరితమ్మె । యలరిమాయ
యనెడి తెరయందుఁబడినసత్య । మనెడి భ్రాంతి
గలుఁగఁజేసెను మూఢులో । కమునకెల్ల
ధరణిసుయ్యాలవాడకో । దండరామా॥ 9

సీ॥ తరణికులేంద్రనీ । దయలేకయున్న సం
సృతిమహాంభోనిధి । నీదుటెట్లు
ఘనదేహనీయను । గ్రహములేకుండిన
పాపాగ్నితాపంబు । వాయుటెట్లు
రాక్షసాంతకనీక । టాక్షంబులేకున్న
తలపురక్కసిపిండుఁ । దొలఁగుటెట్లు
ఖగరాజవాహనీ । కరుణలేకుండిన
విషయోరగవ్యాప్తి । విడుచుటెట్లు
తే॥గీ॥ శ్రీధరానిదువాత్సల్య । సిద్ధిలేక
జ్ఞానదారిద్ర్యదుఃఖంబు । సమయుటెట్లుఁ
గాన నేఁగాననికన్న । గతిజగాన
ధరణిసుయ్యాలవాడకో । దండరామా॥ 10

సీ॥ చచ్చినవారికి । శ్రాద్ధముల్ బెట్టుట
తెలివితక్కువయని । దెగడువారు
రాళ్ళు దేవతలౌదు । రాయని విగ్రహ
పూజలమాన్పఁగఁ । బూనువారు
వాదించికులమత । భేదంబులెంచక
పానీయంబులు సేయఁ । బరగువారు
ఘనవేదశాస్త్రముల్ । గాలించితిమటంచు
మహితధర్మంబుల । మార్చువారు
తే॥గీ॥ తాము చెప్పెడినుడిముఖ్య । ధర్మమనుచు
దిట్టలైశాస్త్రార్థులఁ । దిట్టువారు
జెలఁగిరిప్పుడుకంద । రీగలవిధాన
ధరణినుయ్యాలవాడలో । దండరామా ॥ 11

సీ॥ ఏకపత్నీవ్రతఁ । బేటిపాలొనరించి
వారకాంతలయిండ్ల । దూరువారు
నాలుబిడ్డలునింట । నన్న మోయనుచుండ
గనుపారహోటళ్ళఁ । గుడుచువారు
ధనరాశిఁగోరెడి । తనయులవిడనాడి
కులటబిడ్డలముద్దుఁ । గొనెడివారు
నింటిలోఁదలిదండ్రి । లేడ్చుచునుండఁగ
సానులకును బూజ । సల్పువారు
తే॥గీ॥ పురుషులీగతిదుష్కార్య । ములనొనర్చి
పాడఁజేసిరిమామిడి । పండువంటి
కాపురంబులనేమందు । కాలమహిమ
ధరణినుయ్యాలవాడలో । దండరామా ॥ 12

సీ॥ పట్టెడన్నముఁ బెట్టు । పరమహంసక్రియా
నిత్తునాకలిదప్పు । లెనఁగఁబోవు
పైసాయొసంగిన । బదనికనిచ్చెద
వధకసౌభాగ్యంబు । లాదఁజేయు
రూకయొసంగిన । నీకుమూలికనిత్తుఁ
గోరికలెల్లనీ । డేరఁగలుగు
నైదుకూకలాసంగు । మంజనమిత్తును
గూఢమహానిధులఁజూ । కూరఁగలవు
తే॥గీ॥ చూడుడనుచును మోసవు । జోగులెల్ల
తేనెలొలికెడిపలుకుల । దినదినంబు
ప్రజలవంచింపదొడగిరి । బహువిధములఁ
ధరణినుయ్యాలవాడ । కోదండరామా ॥ 13

సీ॥ కడుదెల్లనగు నెత్తి । కప్పునూనెలబూసి
గౌరవంబనిదుడ్డు । కట్టఁబూని
గూడుఁబోలిన కోటఁ । గొత్తపండ్లమరించి
బూచికండ్లకునద్దు । ముటఁదగిల్చి
మదనకామేశ్వర । మాత్రలుసేవించి
యంగంబునకుఁగోటు । లమరవేసి
యనుదినంబునుక్షౌర । మాసక్తిగావించి
యాప్తనొక్కనిసహా । యంబుఁగోరి
తే॥గీ॥ కానిదేశంబులకుబోయి । కడపగడప
గన్యకలబేరమాడిరో । కంబొసంగి
పెండ్లియాడఁదొడఁగిరి । వృద్ధులకట
ధరణినుయ్యాలవాడకో । దండరామా ॥ 14

సీ॥ కాఫీ హోటళ్ళ సం | గతిఁ జూచినంతనే
కులధర్మపరులకు | గుండెలవియు
కులమేమియో బ్రహ్మ | కును వచింపగరాదు
"బ్రాహ్మణహోటల్" | పలకలుండు
నదిగాంచినంతట | నన్నిజాతులవారుఁ
జేరి కూర్చుందురు | వేరులేక
యెంగిలిపాత్రల | నింతతిండియు కాఫీ
నొసఁగరొక్కమొసంగి | మెసవుచుంద్రు
తే॥గీ॥ లోనజరిగెడిరోతల | లోతుదెలియ
నాసహస్రాక్షునకునైన | నలవియగునె
శ్రీహరీవాని విధమెల్లఁ | జెప్పజాల
ధరణిముయ్యాలవాడ కో | దండరామ ॥ 15

సీ॥ వేదశాస్త్రాచార | విధులంతరించుట
లాకాఫీ హోటళ్ళ మూ | లమునగాదె
కులమతాశ్రమ ధర్మ | ములు గూలిపోవుట
లాకాఫీహోటళ్ళ మూ | లమునగాదె
అతిథిసత్కార పూ | జాదులుమాయుట
లాకాఫీ హోటళ్ళ మూ | లమునగాదె
అగ్రవర్ణంబుల | నధములుదూరుట
లాకాఫీహోటళ్ళమూ | లమునగాదె
తే॥గీ॥ యవియు నివియననేలనే | డఖిలధర్మ
ములనునిర్మూలన మొనర్ప | కలివసించు
గుళ్ళనఁ వచ్చు కాఫీహో | టళ్లనెల్ల
ధరణిముయ్యాలవాడ కో | దండరామా ॥ 16

సీ। తెచ్చునుఁబట్లాట । తిట్లాట గొట్లాట
ననుభవించియు మాన । రైరిజనులు
పలువును మీనాపు । సకలార్థములదోపు
ననుభవించియు మాన । రైరిజనులు
పోఁగొట్టినవరంజి । పూర్వముండినగంజి
యనుభవించియు మాన । రైరిజనులు
చేయునుబొమ్మాఁట । సిరినెల్లనిలుదాఁట
ననుభవించియు మాన రైరిజనులు
తే॥గీ॥ జగతిచీట్లాటచే నగ । చాట్లనొంది
కొట్లకొలది కుటుంబముల్ । కూలిపోయెఁ
దీనివ్యామోహ మేలనిఁ । దెల్పగలను
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 17

సీ॥ పరులచేతనుగొట్లు । భార్యచేఁజీవాట్లు
కొడుకుతో మొత్తపట్లు । పడినపాట్లు
కులధర్మమెగమీటు । కులసతియిలుదాటు
కలహంబులకుఁజోటు । కడకుజేటు
లోకంబుతోదూరు । రొక్కమెల్లనుజారు
కక్కుడుకంగారు । కంపునోరు
నలుగురుండెడుచోట । నమ్మరెంతయుమాట
నగుబాటులకువాట । మగునువీటఁ
తే॥గీ॥ నన్నికష్టంబులకు మూల । మైనయట్టి
కల్లుసారాయితో జగ । మెల్లనిండె
కలుషములు పండె బీకలకడుపుమండె
ధరణినుయ్యాలవాడ కో । దండరామా ॥ 18

సీ॥ అగ్నిప్రమాదంబు । లధికంబుగా వించు
ముఖముపై తేజంబుఁ । బోనడంచు
దినదినంబున ద్రవ్య । మును దండుగ హరించు
దగ్గురోగము లెల్ల । బాపరించు
నధరమ్ముపై నీలి । యాకురంగుదయించు
దడవైనబుద్ధిమాం । ద్యము జనించు
నవయౌవనమున షం । డత్వమాపాదించు
నంగపటుత్వంబు । లంతరించు
తే॥ నిట్టి పొగచుట్టలను ద్రాగి । యెపుడకాల
మరణములనందుచున్నారు । మహిని మనుజు
లార్యసంతతి నేఁడు ని । ర్వీర్య మయ్యె
ధరణి నుయ్యాలవాడకో । దండరామ 19

సీ॥ బ్రదికి యుండంగనే । పంష్లనందునఁ బొగ
వెడలు నశ్లీలంబు । వాడము చుందు
ప్రాణప్రదంబైన । రక్తంబు లోపలఁ
గలసి యెంతయు దాని । మలినపరచు
నన్య సౌఖ్యంబుల । కాలవాలంబైన
వీర్యంబు నెల్లను । విరుగఁ జేయు
నాహారముల జీర్ణ । మాందఁ జేసెఁ యువిన్మ
గాఁ బోవంగనో । రూరఁ జేయు
తే॥గీ॥ నిట్టిబీడీలు సిగరెట్లు । నెపుడు త్రావి
యఖిలరోగంబులకును బా । త్రైరి మనుజు
లెట్టిదుష్కాల మోదీని । నేఱుఁగరాదు
ధరణినుయ్యాలవాడకో । దండరామా । 20

సీ॥ నస్యము సిగరేటు । నల్లమందుపొగాకు
బంగ సారాయంబు । బ్రాందికల్లు
జగమెల్లనిండియు । జనులయందుపిశాచ
మట్లావహించి చీ । కాకుపఱచి
పంచేంద్రియంబుల । బలమును ధనమును
వీర్యంబుబుద్ధివి । వేకములను
బోనడంచియురోగ । ములనెన్నియోపెంచి
కష్టముల్ గలిగించి । కసుకుమించి
తే॥గీ॥ ప్రాణములదీయునందాక । పట్టువిడక
ప్రళయమొనరింపదొడగెను । ప్రజలనేఁడు
చెడ్డయలవాటులివి విస । ర్జించుటెట్లొ
ధరణినుయ్యాలవాడకో । దండరామా॥ 21

సీ॥ ప్రత్తిపండించియు । రాటంబులుంచియు
పరవస్త్రములెగట్ట । వలసెనేఁడు
గానుగల్ నిడియు । నూనెధాన్యములుండి
పరదీపములుపెట్ట । వలసెనేఁడు
పశువులుచెన్నారి । పచ్చికలునుమీఱి
పాలబుడ్లనుఁగోర । వలసెనేఁడు
చెఱకుపంటలుఁగల్గి । చేయువంటలువెల్గి
పరులచక్కెరవాడ । వలసెనేఁడు
తే॥గీ॥ భారతీయులబ్రతుకెల్ల । పరులమీఁద
బరువుగామోసియాధార । పడియెనేఁడు
చేతిపనులెల్లపరులచేఁ । జిక్కిపోయె
ధరణినుయ్యాలవాడకో । దండరామా॥ 22

సీ॥ భక్తివేఁకువలేచి । భగవానుఁబ్రార్థించి
వేదపాఠ మొనర్చు । విప్రులేరి
యుదయంబునకు మున్నె । నదిని స్నానమొనర్చి
సంధ్యవార్చెడియను । స్నాతలేరి
తులసిబిల్వముపత్రి । తుమ్మిపుష్పాల దేవ
పూజలొనర్చెడి । పుణ్యులేరి
యర్ధాంగితోడఁబ్రి । స్వాహామగ్ని వేల్చెడి
నియతాత్ములగు ధర్మ । నిష్ఠులేరి
తే॥గీ॥ యతిథిపూజ నొనర్చి తా । మారగించి
భాగవతముఁ జదివెడి । భక్తులేరి
కరము మనస్సహామయ్యెను । గాలమహిమ
ధరణి నుయ్యాలవాడకో । దండరామా ॥ 23

సీ॥ స్నానంబటన్నను । చలిజనియించును
సంధ్యవార్చుమటన్న । జ్వరము వచ్చు
బ్రహ్మయజ్ఞంబన్న । బహుకంపముదయించు
దేవతార్చనయన్న । దిగులుపుట్టు
నతివాసదిసమన్న ! నాయాసమొదవును
పర్వమటన్ననా । పదసెలంగుఁ
దర్పణంబన్నను । దలనొప్పి సేకూరు
శ్రాద్ధమన్నను జావు । సంభవించు
తే॥గీ॥ పైతృకక్రియలన్నను । బ్రళయమగును
పాలుళీగతి కర్మవి । భ్రష్టులైరి
యిట్టిదుష్కాలమేర్పడె । నేమనందు
ధరణి నుయ్యాలవాడకో । దండరామా । 24

సీ॥ అగ్నికార్యంబుల । నాచరింపుమటన్న
సిగరేట్లచేతనుఁ । జేయఁబడియె
నజినధారణము । ఖ్యముటన్న నడుముల
బెల్టనుతోల్పట్టఁ । బెట్టఁబడియె
దండంబుకరమున । ధరియింపుమన్నను
బ్యాటెప్పుడును చేతఁ । బట్టఁబడియె
వీర్యసంరక్షణ । విధియున్న గణికామ
తల్లులకుక్షుల । దాచఁబడియె
తే॥గీ॥ గరము వేదోక్తవిద్యార్థి । గణముచేత
బ్రహ్మచర్యంబు సలుపగాఁ । బడియెనిట్లు
చెప్పవశమా నెకలికాల ! చేష్టలకట
ధరణినయ్యలవాడకో । దండరామా ॥ 25

సీ॥ కత్తిరింపులజుట్లు । కాళ్ళచుట్టునుకట్లు
కనులకద్దపు పట్లు । కప్పదాట్లు
కేలబ్యాటరిలైటు । యూలరుసిగరేటు
శిరమందునొకహ్యాటు । సిల్కుకోటు
పాదంబులకుబూటు । పైకెంతయోనీటు
చదువుడబ్బాటు హ । స్తమునబ్యాటు
వెనువెంటనొకకుక్క । విడువనొకపత్రిక
సబ్బుదువ్వెనచెక్క । చామచుక్క
తే॥గీ॥ యిట్టివేషంబులను వేసి । యిల్లువాసి
మెలఁగెనిప్పుడు విద్యార్థి । కులముఁగాంచ
నార్షవిద్యార్థిపద్ధతు । లణగిపోయె
ధరణినయ్యలవాడ కో । దండరామ ॥ 26

సీ॥ అలుకజనించిన | నమరాధిపతినైన
భ్రష్టుఁ జేసెడిముని | ప్రవరులేరి
సదనుగ్రహముగల్గ | జండాలునైన
స్వర్గమిచ్చెడి ఋషి | వర్యులేరి
యపచారమొనరింప | నాదివిష్ణునైనఁ
గాల దన్నెడి తప | శ్శాలులేరి
తప్పులొనర్చిన | దండహస్తునినైన
దండింపఁజాలు స | ద్ధర్ములేరి
తే॥గీ॥ నేఁడుజపములు తపములు | నియమములును
మంత్రతంత్రంబులెల్లను | మంటఁగలిసె
శాపములనుగ్రహంబులు | సాఁగవయ్యొ
ధరణినుయ్యాలవాడకో | దండరామా ॥ 27

సీ॥ కనువిప్పమాత్రన | గలఁచు రక్కసిపిండు
భస్మంబొనర్చెడి | పరమమునులు
బొమముడిమాత్రన | పొగరుబోతులనెల్ల
దెగటార్పఁజాలు ప | విత్రులును
కలముఁబట్టినమాత్ర | గర్వాంధనృపతుల
గడగడలాడించు | కవివరులును
కత్తిఁబూనినమాత్ర | ఘనవైరికులములఁ
దల్లడిల్లగఁజేయు | దండిమగలు
తే॥గీ॥ విరివిగానుండినట్టి యీ | భరతభూమి
వేయికొకరైనలేరైరి | విత్తమెల్ల
వెడలిపోవిధివైచిన | పెట్టయయ్యొ
ధరణినుయ్యాలవాడకో | దండరామా ॥ 28

సీ॥ పర్ణశాలలయందు । వసియించువిప్రులు
వరసౌధములకాస । పడిరినేఁడు
కౌపీనముధరించి । కసుమించుపాఱులు
పట్టుశేల్వలకాస । పడిరినేఁడు
పరిగెధాన్యంబులు । భక్షించుబ్రాహ్మణుల్
వరభక్ష్యములకాస । పడిరినేఁడు
పాదసంచారులై । వర్తించుభూసురుల్
వాహనంబులకాస । పడిరినేఁడు
తే॥గీ॥ పరులసౌఖ్యముకై నిష్ఠ వఱలుద్విజులు
బహుళసౌఖ్యంబులకునాస । పడిరినేఁడు
ఇట్టివిపరీతచర్యల । నేమనందు
ధరణినుయ్యాలవాడ కో । దండరామా ॥ 29

సీ॥ స్నానసంధ్యార్ఘ్య ప్ర । దానకాలంబెల్ల
కాఫీహోటళ్ళలోఁ । గడచిపోయె
నతిథిపూజాదేవ । తార్చనాకాలంబు
దినముఖక్షురకర్మ । దీసికొనియె
బ్రహ్మయజ్ఞయుత । ర్పణవిధికాలంబు
చీట్లపేకాటలఁ । జెల్లిపోయె
సత్కథాశ్రవణంబు । సలిపెడికాలంబు
కాఁపుదువ్వటలోన । గలసిపోయె
తే॥గీ॥ విప్రులేయిట్లుతమవేద । విధులవీఁడ
బ్రాహ్మణేతరకృత్యముల్ । వారియందరమె
వర్ణధర్మంబులన్నియు । వనముఁజేరె
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 30

సీ॥ కనన్నరాజ్యోద్యమ | కారకుల్ వీరని
దూర్తిఁ జేయుచు రాజు | లాగ్రహింప
వేదోక్త కర్మము | వీడఁ జేసిరటంచు
నలుగుచు వైశ్యుల | నాశరింప
చదువులలో మాకు | గొదువఁ జేసిరటంచుఁ
గోపంబు శూద్రులు | గ్రుమ్మరింప
నస్పృశ్యులంగ మమ్ము | నవలద్రోసిరటంచు
పంచముల్ చెలరేగి | పరిభవింప
తే॥గీ॥ నన్ని జాతులు విప్రుల | యందు రేగి
కాలుదువ్వు విధంబునఁ | గనలుచుండ
పాపులకు నల్పనీడఁ జూ | పట్టదిచట
ధరణి నుయ్యాలవాడ కో | దండరామ । 31

సీ॥ భంగినమ్ముచునుండు | బ్రాహ్మణుండొక్కఁడు
సారాయినమ్మెడు | పాకుఁడొకఁడు
అభినమ్ముచుండెడి | యగ్రజన్ముఁడొకండు
బీడీలనమ్మెడి | విప్రుఁడొకడు
పూటకూళ్ళను బెట్టు | భూసురుండొక్కడు
కాఫీనమ్మెదు జన్ని | గట్టొకండు
కడగి సిగరేట్ల న | మ్మెడి ద్విజుఁడొక్కండు
బూడ్సులమ్మెడు | బాడబుండొకండు
తే॥గీ॥ పాపమరయక వైదికుల్ | బ్రాహ్మ్యవృత్తి
పోవిడచి నేడు జట్టెను | పొట్టకొరకు
సిట్టివ్యాపారమునను జే | పట్టిరకట
ధరణి నుయ్యాలవాడ కో | దండరామ । 32

17

సీ॥ చెప్పెడివెల్లను । శ్రీరంగనీతులు
శయనస్థలములు వే । శ్యాగృహములు
తిప్పెడివెల్లను । దివ్యాత్మమాలలు
చిత్తముల్ పరధన । స్త్రీహరములు
కప్పెడివెల్లను । గాషాయవస్త్రముల్
చేష్టలు ధర్మ వి । చ్ఛేదకములు
నొక్కెడివెల్లన । త్యుత్తమచిహ్నముల్
మాటలెల్లనువట్టి । బూటకములు
తే॥గీ॥ వేషభాషల వేదాంత । విదులఁ బోలి
పుణ్యపాపంబులరయక । భువిజనముల
మోసగింపదొడంగిరి । మూఢవృత్తి
ధరణిసుయ్యాలవాడ కో । దండరామ ॥ 33

సీ॥ బేరంబులోఁ గొంత । ప్రియములాడియు గొంత
సరకులోపలఁ గొంత । సంగ్రహించి
తక్కెడలో గొంత । తగురాళ్ళలోఁ గొంత
తూకంబులోఁ గొంత । సేకరించి
కొలతబిద్దలఁ గొంత । గుణితంబులోఁ గొంత
కొలుచుటలోఁ గొంత । తొలగద్రోసి
పళ్ళలోపలఁ గొంత । పట్టుటలోఁ గొంత
పాటలోపలఁ గొంత । బడయనేర్చి
తే॥గీ॥ యందఱును జూచుచుండ ద్ర । వ్యంబుదోచ
దొడగిరెంతయు బీదల । కడుపుకొట్టి
నీతిలేదయ్యె నేమి వా । ణిజ్యవృత్తి
ధరణి సుయ్యాలవాడ కో । దండరామ ॥ 34

సీ॥ బాపలను ద్వేగ । పదవినుంచగ రాదు
పెండ్లిండ్లకును వారి । బిలువరాదు
చేరివారిని భక్తి । సేవింపగారాదు
చేనమస్కారంబు । సేయరాదు
పూనిపౌరోహిత్య । ములను సల్పగరాదు
విప్రపురాణముల్ । వినగరాదు
కడుబీదవారైన । కాసివ్వగారాదు
దయవారిపైనింత । దలపరాదు
తే॥గీ॥ అనుచు ధరణీసురులనిట్లు । నాదరించు
బ్రాహ్మణేతర పక్షముల్ । బయలుదేరె
విప్రులన్నను జనులకు । వెగటుదోచె
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 35

సీ॥ కాషాయ వస్త్రముల్ । గట్టినమాత్రానc
బరమసుజ్ఞానంబు । ప్రాప్తమగునె
బోలెడుభస్మంబు । బూసినమాత్రానc
పూర్ణమైనవిరక్తిc । బొందవశమె
గళమందురు ద్రాక్షc । గట్టినమాత్రాన
నాత్మసందర్శన । మబ్బcగలదె
కరమందు దండంబు । ధరియించు మాత్రాన
భవబంధనిగళముల్ । పాయcగలవే
తే॥గీ॥ కడుపుకూటికినేను । లోకంబునందుc
గపటయుతివేషములcదాల్పc । గడcగిరకట
నిక్కమౌయోగిజనులకు । దిక్కగలదె
ధరణినుయ్యాలవాడకో ♦ దండరామ ॥ 36

సీ॥ పైరెండుచున్నది । సీరోసంగుమటన్న
చేరొక్క మోవరు । శీరుగోరు
మరణపత్రము రిజ । ష్టరుచేయవలెనన్న
సబ్ రిజిష్ట్రారు లం । చమ్ముగోరు
దరఖాస్తుపై భూమి । దయసేయవలెనన్న
కాయ్కానతనకుపై । కమ్ముగోరు
పశువునమ్మితిధృవ । పత్రిమిమ్మనగ్రామ
మునసబువ్రాతమా । మూలుగోరు
తే॥గీ॥ వీరువారనరాదధి । కారులెట్లు
ప్రజలపైనింతదయలేక । బహువిధముల
గరము పీడింపసాగిరి । కష్టమయ్యె
ధరణినుయ్యాలవాడకో ♦ దండరామ ॥ 37

సీ॥ కులమునురూపంబు । గుణమువిద్యయునింటి
తనమునుధనమును । తగినవయసు
నిల్లువాకిలిభూమి । యిష్టబంధుత్వంబు
గ్రామసౌకర్యంబు । గౌరవంబు
గ్రహమైత్రిమాదిగా । గలపొంతనంబులు
సాముద్రికంబును । జాతకంబు
పంచాంగశుద్ధి శు । భగ్రహసంపత్తి
లగ్నబలంబు తా । రాబలంబు
తే॥గీ॥ పరిగణింపకనిర్దయ । స్వాంతులగుచుఁ
బశువులనుబోలె । గన్యలబరులకమ్మి
కష్టములఁగూర్పఁదొడగిరి । కన్నవారె
ధరణినుయ్యాలవాడకో ♦ దండరామ ॥ 3౮

సీ॥ నూఱురూప్యములున్న । గోరుచుండును వేయి
వేయిగల్గిన పది । వేలుగోరు
పదివేలుగల్గిన । పరఁగ లక్షనుగోరు
లక్షగల్గిన పది । లక్షలరయు
పదిలక్షలనుగల్గ । పడికోటికాగోరు
కోటిగల్గిన పది । కోట్లనెంచు
పదికోట్లుగల్గిన । పార్థివత్వముగోరు
పదియుగల్గిననింద్ర । పదవిగోరు
తే॥గీ॥ అంతమొఱఁగనితృష్ణచే । నర్థమునకు
దాసులై చిత్తశాంతి నుం । తయును లేక
పాపములొనర్చి దుర్గతుల్ । బడయుచుంద్రు
ధరణినుయ్యాలవాడకో । దండరామ । 39

సీ॥ తమకున్న యంతలో । తనివినొందగలేక
నమితభోగంబుల । కాసజెంది
పనిపాటలను వీడి । పలు జూదములనాడి
పట్టుదుకూలముల్ । గట్టఁదొడఁగి
వ్యవహారములనుంచి । వ్యభిచారమొనరించి
వ్యాపారములమించి । వ్రియముఁబెంచి
యప్పులై కొనిదరిద్ర్య । మెప్పుడు మోటర్లు
రెళ్ళు వకీళ్ళు మేడా । టళ్ళకొసగి
తే॥గీ॥ కొన్న ఋణములకోక పెద్ద । సున్నజుట్టి
నాలికో యాప్తులకో తమ । యాస్తులెల్ల
విక్రియమొనర్చువారలు । వెలసిరిపుడు
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 40

సీ॥ తనయుండుగల్గినఁ । ధన్యుఁడౌదునటంచు
యనుదినంబును గద్దె । లడిగియడిగి
సుతుఁడుద్భవించినఁ । గతులు సేకురునని
పుణ్యతీర్థములందు । మునిఁగిమునిఁగి
కొడుకుజన్మించినఁ । గడతేర్పఁగలఁడని
పుట్టపుట్టకు వారు । పోసిపోసి
పుత్రుండుపుట్టినఁ । బుణ్యమబ్బునటంచు
చెట్టుచెట్టుకు సేవ । చేసిచేసి
తే॥గీ॥ కష్టములకోర్చియాసతో । గన్నయట్టి
తల్లికినిగష్టమొదవించు । ధర్మరహితు
లుండినను లేకయుండిన । నొకటిగాదె
ధరణిసుయ్యాలవాడ కో । దండరామ॥ 41

సీ॥ గంపెడాసలతోడ । గర్భంబుధరియించి
యమితమగు వేవిళ్ళ । ననుభవించి
నెలలుతొమ్మిది మోసి । నిత్యమ్ము దిగులొంది
ఘనమైనప్రసవవే । దనకునోర్చి
కష్టంబులెంచక । కనిరోతకుసహించి
యాకలిదప్పుల । కలఁతఁజెంది
కమ్మనిపాలిచ్చి । కనురెప్పవలెపెంచి
ప్రేమతో బాలించి । పెద్దజేసి
తే॥గీ॥ పెండ్లిపేరంటమొనరించి । ప్రేమజూపి
నట్టితల్లిని బాధించు । నట్టిమనుజ
పశువులసుఖంబుఁజూచిన । పాపమొదవు
ధరణిసుయ్యాలవాడ కో । దండరామ॥ 42

సీ॥ నాగప్రతిష్ఠల । సాగించి యిలువేల్పు
పూజకై ద్రవ్యంబు । ముడుపుఁగట్టి
తద్దయుశ్వేష్ఠ వ్రి । దక్షిణంబులఁ జేసి
సత్యనారాయణ । స్వామిఁ గొలచి
మదనగోపాలాఖ్య । మంత్రంబుపాసించి
హరివంశ పఠనంబు । లాచరించి
మహితవైద్యులచేత । మందులెన్నియొ తిని
గోసాయియంత్రముల్ । గొనిధరించి
తే॥గీ॥ కొడుకులెంతయొ సౌఖ్యంబు । గూర్తురనుచుఁ
గన్నతల్లిదండ్రులకును నే । డన్నమిడక
కష్టపెట్టుదురేమందు । కాలమహిమ
ధరణినుయ్యాలవాడ కో । దండరామ॥ 43

సీ॥ యిల్లాలు పరులకు । నిల్లువాకిలియల్కి
బియ్యంబు దంచియు । బిండివిసరి
పిల్లలేడ్చుచునుండ । పెరుగుబాలమ్మియుఁ
గష్టంబులకునోర్చి । గడ్డిదెచ్చి
మందు వేసంగిలో । నెండకుఁ బనిఁ జేసి
శ్రమరోడ్లకంర । రాళ్లుగొట్టి
పోరుబిడ్డలను ప । ప్పులనైన గొనసీక
దినదినంబును బూర్తి । తిండితినక
తే॥గీ॥ కూడబెట్టినదుడ్డు చే । కొనియు దాని
గొట్టితిట్టుచు కల్లుకై । పెట్టు జనుల
క్రూరకృత్యమ్ము దలచిన । గుండెలవియు
ధరణినుయ్యాలవాడ కో । దండరామ॥ 44

సీ॥ వడ్లు బియ్యముదంచి । భార్య సంపాదించు
ద్రవ్యంబు కల్లు ముం । తకునుగొట్టి
ఎండలోపలమాడి । యింతిచేకూర్చిన
విత్తిని కేడిల । పాలుచేసి
కట్టెమోపులదెచ్చి । కాంత యార్జించిన
రొక్కంబు సారాయి । కుర్కకిచ్చి
కూలి నాలికిఁబోయి । కోమలిగూర్చిన
దుడ్డెల్ల నల్లమం । దునకుఁబెట్టి
తే॥గీ॥ స్వార్జితమునేని దినసీక । యాలిగొట్టి
దిట్టునట్టికిఁ గాతుల । పొట్టఁజీల్చి
మట్టుబెట్టిన పాపంబు । చుట్టుకొనునె
ధరణినయ్యాలవాడ కో । దండరామ ॥ 45

సీ॥ పలుకష్టములకోర్చి । బహువిధ సౌఖ్యంబుల
సమకూర్చునది కుల । సాధ్వికాదె
యాపత్తులందు త । న్నంతరు నెడఁబాయ
నెడబాయకుండిన । దింతిగాదె
గౌరవంబు యశంబు । ఘనసుకృతంబును
గలిగించునదికుల । కాంతగాదె
ధర్మార్థకామ స । త్కర్మంబులకునెల్ల
నాకరంబైనయి । ల్లాలుగాదె
తే॥గీ॥ యగ్నిసాక్షిగఁ బెండ్లాడి । నట్టినతిని
క్రూరకృత్యమ్ములొనరించి । పారఁద్రోలు
పరమ చండాలురను జూడ । బాపమొదవు
ధరణినయ్యాలవాడకో । దండరామ ॥ 46

సీ॥ బాల్యంబు పూర్తిగాఁ | బాసిపాయకమున్న
పుట్టింటిపైఁబ్రేమఁ | బోనడంచి
పదిపదారేండ్లైన | వచ్చిరాకయమున్న
తల్లిదండ్రులఁ ప్రేమ | దెల్లఁబాసి
యౌవన విస్ఫూర్తు | లందియుండకమున్న
ముసలమ్మ నోములు | మూలఁద్రోసి
యాటపాటలకాంక్ష | లాగియాగకమున్న
చెలులసఖ్యంబెల్ల | తొలఁగఁజేసి
తే॥గీ॥ కాపురము సేయవచ్చిన | కామినులను
గరుణ జూడక మిక్కిలి | కష్టపెట్టు
వారు మనుజులె క్రూరస | త్వములుగాక
ధరణి నుయ్యాలవాడలో | దండరామ 47

సీ॥ సీమంతి నీత్వాల | క్షిమ్రని దెల్పు చక్కని
పాపటల్ వక్రిత | బడకుఁజొచ్చె
దాంపత్య ధర్మత | త్వము దెల్పుమంగళ
సూత్రబంధము నైచ్య ! పాత్రమయ్యె
దీర్ఘమాంగల్యంబు | దెల్పు కుంకుమబొట్టు
లావగింజలకన్న ! నణువులయ్యె
సతత పతివ్రతా | చరణ దీక్షాచిహ్న
కంకణధారణల్ | కలువమయ్యె
తే॥గీ॥ నకటపాశ్చాత్య నవనాగ | రకతవచ్చి
హైందవ స్త్రీల భావమ్ము | లందునిల్చి
పావనాచార సాధుసం | ప్రత్తినణచె
ధరణినుయ్యలవాడలో | దండరామ । 48

సీ॥ పతిని దైవంబుగ । భావించి నిరతంబుఁ
బరిచర్యఁ జేసెడి । పడతులేరి
యుత్తమామలమాట । కడ్డుమాటాడక
భక్తినారాధించు । భామలేరి
తోడికోడండ్రను । దోఁబుట్టువులరీతి
జూచిమైత్రి మెలఁగు । సుదతులేరి
బావల మఱఁదుల । బంధుజనంబుల
గౌరవంబుగఁ గాంచు । కాంతలేరి
తే॥గీ॥ విశ్వమంతయుఁ గాలించి । వెదకిచూడ
నక్కజంబుగ నూటికి । నొక్కరైన
గలరొ లేరొ గదా నేఁటి కాలమందు
ధరణినుయ్యాలవాడలో । దండరామ ॥ 49

సీ॥ బ్రిష్టులే కుండిన । పల్లు దోముటగాదు
సీమమల్లువగాని । చెమ్మఁబోదు
సబ్బులేకుండిన । స్నానమాడఁగరాదు
సెంటులేక సుగంధ । మంటఁబోదు
భారతవస్త్రముల్ । ఫైసోకఁగాకాదు
బెల్టు లేకయచీర । బిగువురాదు
బిస్కతులేకున్న । పిల్ల యేడుపుబోదు
కాఫిలేకయపూఁట । గడవఁబోదు
తే॥ [illegible] నిత్యజీవితా । భ్యాసమిటు వి
[illegible] । ధీనమయ్యెఁ
కాలగర్భమునందేమి । గలదొ యింక
ధరణినుయ్యాలవాడలో । దండరామ ॥ 50

సీ॥ కాఫీగింజలు లేవు | కాపురంబెట్లేను
గాలఁబెట్టుదునంచు | గసరునొకతె
యుల్లను లేదమ్మ | పిల్లలజడకేమి
పెట్టివేయుదునంచుఁ | దిట్టునొకతె
సాపునకుంబోయి | స్టౌ దెచ్చియీకున్న
వంటకాఁబోదని | వదరునొకతె
సబ్బింట లేదమ్మ | స్నానమెట్లానని
యె చీటివనుచు గ | ద్దించునొకతె
తే.గీ॥ భారతాంగనలాత్మీయ | పా[illegible]భులఁ
కటకటాయిట్లు వేధింప | గడగరిడ్ల
కాపురంబులు నేడతి | కష్టమయ్యె
ధరణినుయ్యాలవాడ కో | దండరామ॥ 51

సీ॥ కిరసనాయిల్ నేడు | కించిత్తు లేదాయె
ప్రైముమంటలెటు సేయ | బోదుననుచు
వ్యాస్లైను లేదాయె | పడుచులకేనేమి
పూసిజడల్ వేసి | ముడుతుననుచు
బ్యాటరీ లేదాయె | పనులకీపూటగా
తిరిబైటనెట్లు వ | ర్తింతుననుచు
చక్కెర లేదాయె | నొక్కపూటైనను
సంసారమెట్టుల | సాగుననుచు
తే॥గీ॥ భారతాంగనలిట్టుల | బల్కునుడులు
భర్తలకునేను నిత్యాను | భవములయ్యె
నవ్యనాగరికతయిట్లు | నాట్యమాడె
ధరణినుయ్యాలవాడ కో | దండరామ॥ 52

సీ॥ పురుషులే గడిగిముం । దర పాపటల్ దీర్ప
పడతులపాపటల్ । పక్కకొదిగె
పైపైకిపురుషులే । బనియనుల్ ధరియింప
స్త్రీలకంచుకములు । క్రిందికిదిగె
కరములపురుషులే । కంకణంబులఁదాల్ప
సతులకుగాజుల । సహ్యమయ్యె
విడువకపురుషులే । బెట్టులంబెట్టంగ
వెలదులయొడ్డాణ । ములుదొరంగె
తే॥గీ॥ పురుషులే స్త్రీయలంకార । ములుగ్రహింప
మానినీపద్ధతులుఁ గూడ । మార్పుజెందె
హైందవాళియమెల్ల వ్య । త్యస్తమయ్యె
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 53

సీ॥ చనుబాలొసంగయా । వనమెల్లఁజెనుసని
పసిబిడ్డలనుదాది । పాలుచేసి
భాషవచ్చెడివేళ । పనులకడ్డంబని
చిన్నవాండ్రి । జవానుచేతఁబెట్టి
బడివేళకాహార । మిడుటకష్టంబని
పిల్లల కాఫీహోటా । టళ్ళకంపి
విద్యార్థి దశనాత్మ । విద్యనీచంబని
పరవిద్యలకు దాస్య । పాలొనర్చి
తే॥గీ॥ యకట తలిదండ్రులిటుజన్మ । మాదిగాగ
సుతులపోషణమన్యసం । గతినొనర్ప
నెటులస్వాచార ధర్మంబు । లెసఁగఁగలవు
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 54

సీ॥ పాశ్చాత్య విద్యచే । భరతదేశంబున
భోగలాలసబుద్ధి । పొడముటయును
కలయిల్లు భూమియు, వ్వాలవాండ్రకొసగుట
యధిక దుర్వ్యయముల । కలవడుటయు
దల్లిదండ్రులమాట , తప్పవిపించుట
యన్నదమ్ములమైత్రి । సున్నయగుట
స్వమతధర్మములవి । శ్వాసంబుతగ్గుట
యధికారులకునాత్మ । నమ్ముకొనుట
తే॥గీ॥ వేషభాషాధి పద్ధతుల్ । వేరయగుట
యధికమైన యహంకార । మలముకొనుట
లిట్టిదోషంబులెన్నియో । చుట్టుకొనియె
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 55

సీ॥ బాలుర నింగ్లీషు । బడిజేర్చివది మొదల్
బీ. యల్. పరీక్షగా । వించువరకు
పూటకూళ్ళకుఁబెట్టు । పుస్తకంబులకును
రాకపోకలకును । పోకలకును
నెలజీతములపరీ । క్షలకాఫిహోటళ్ళ
సెలవుకయ్యెడిదుడ్డు । సిలువజేసి
గురుకులవాసంబు । కొమరులకొడగూర్చి
హైందవవిద్యల । నభ్యసింప
తే॥గీ॥ జేసినిజవృత్తి గఱపియు । శ్రీయొసంగ
బరులదాస్యంపుఁగష్టము । పాలుగాక
స్వేచ్ఛ సుఖజీవనంబుల । జెలగరొక్క
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 56

సీ॥ అన్నదమ్ములు భాగ । మందఁజాలనిధనం
బన్ని వేళలచేతి । కబ్బుధనము
రాజులైననుగొన । రానియట్టి ధనంబు
కనియెవ్వరపహరిం । పనిధనంబు
సెలవైనకొలది ని । చ్చలుహెచ్చెడి ధనంబు
భయమింతయైనగొ । ల్పనిధనంబు
సుతులు బల్మినిగొన । చోటియ్యనిధనంబు
పరమస్వతంత్రమై । పరగుధనము
తే॥గీ॥ సకలసౌఖ్యంబులను గూర్చు । నట్టిధనము
ధనములందెల్ల నుత్తమ । ధనమువిద్య
దానికీడైన ధనముభూ । స్థలినిగలదె
ధరణిసుయ్యాలవాడకో । దండరామ ॥ 57

సీ॥ తగుకోర్టులు వకీళ్ళు । లేఅచైనకొలఁదిని
ప్రజలలోవ్యాజ్యముల్ । ప్రబలమయ్యె
నైదవ్యులాస్పత్రిలు । ప్రబలమౌకొలఁదిని
కెక్కురోగంబులు । పెరుగఁజొచ్చె
చెరలు పోలీసులు । జెరిగినకొలఁదిని
హత్యలు నేరంబు । లధికమయ్యె
నయ్యవార్లనుబళ్ళు । నధికమౌకొలఁదియో
నామాలరాక యేం । డ్లకునుమించె
తే॥గీ॥ నరుల సౌఖ్యంబులకుఁబ్రియ । త్నములొనర్ప
జగతిగష్టంబులెన్నియో । సంభవించె
కాలగతియెట్టిదోగాని । కాదు తెలియ
ధరణిసుయ్యాలవాడకో । దండరామ ! 58

సీ॥ మానవసంఘైక్య | మత్యున్నతంబును
విడగొట్టుగొడ్డలి | వ్రేటువోటు
ప్రబల విరోధముల్ | పరిఢవిల్లగఁ జేయు
చొక్కమౌ జగడాల | చోటువోటు
మతిమంతులకునైన | స్మృతిఁ జెడగొట్టెడి
కడుక్రూరమౌ పాము | కాటువోటు
సత్యధర్మక్రియా | సత్సంప్రదాయపం
క్తిని బాపగా నడ్డ | గీటువోటు
తే॥గీ॥ పెత్తనములేని వోట్ప్రద | వికిభ్రమించి
కడగి సంసారమోటికై | ఘనలు చెడిరి
లోకమెల్లను నేడు | చీకాకుపడియె
ధరణినుయ్యాలవాడకో | దండరామ॥ 59

సీ॥ ఒకవైపు బహుపాపి | యొకవైపు ఘనకోపి
మించివోటుకు దబా | యించుచుండ
నొకచెంపబుణదాత | యొకచెంపకులనేత
చూచివోటుకు చేయి | సాచుచుండ
నొకదిక్కు శూరుండు | నొకదిక్కు క్రూరుండు
రేగివోటుకు బెద | రించుచుండ
నొకచాయ బలవంతుఁ | డొకచాయ ధనవంతు
డిరుపక్కలను వోటు | కీడ్చుచుండ
తే॥గీ॥ ముందుజన "నూయి వెనుకఁ | బోవగోయి"
యనెడి దుర్గతి బీదల | కబ్బె నేడు
నెచటనుండి యేతెంచెనో | యిట్టివోటు
ధరణినుయ్యాలవాడకో | దండరామ॥ 60

సీ॥ వోటియ్యకున్న నీ । పాటుచూడ మటంచు
కనుబొమల్ ముడి పెట్టి । కసరునొకఁడు
వోటియ్యకున్న । బల్ చేటుమూడు నటంచు
కోపగించుచు । వ్రేలుచూపునొకఁడు
వోటియ్యకున్న । నీపూటనాపైకమ్ముఁ
నిచ్చిపొమ్మనిదబా । యించునొకఁడు
వోటియ్యకున్న । నింకేటిచుట్టరికంబు
చెడిపోఁగలదటంచుఁ । జెప్పునొకఁడు
తే॥గీ॥ వ్యాఘ్రములలోనఁజిక్కిన । బక్కలేళ్ళ
విధమునను బీదవారికి । వ్యధజనించె
వోటుచే దేశమునకిట్టి । చేటుగల్గె
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 61

సీ॥ ఆశలుజూపివో । ట్లార్జించుటేగాని
బీదలగతిదల । బెట్టఁబోరు
భయపెట్టివోట్లు సం । పాదించుటేగాని
ప్రజలకష్టంబులఁ । బాపఁబోరు
బంధుత్వమని వోట్లు । వడయుచుండుటెగాని
యొక్కనాడైనను । దిక్కుపోరు
స్నేహమంచనివోట్లు । సేకరించుటెగాని
కడగంటనైనను । గాంచబోరు
తే॥గీ॥ నదినిదాటినవెంటనే । నావగాల్చు
చందమునఁజేయు శాసన । సభ్యులకట
జనుల పీడిపసాగిరి । చట్టములను
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 62

సీ॥ కలయుఁగలోననాఁ । కలిగొన్నవారికి
భుక్తికియ్యనివాని । పుట్టువేల
నున్నంతలోన నా । పన్నుల కష్టముల్
వాపఁజాలనివాని । భాగ్యమేల
విన్నంతలో భక్తి । వినఁగోరువారికి
వినిపింపఁజాలని । విద్యలేల
తెలిసిన యంతలో । దీర్మానమొనరింపఁ
దగవుల విననిపె । ద్దరికమేల
తే॥గీ॥ నా చరణలేని శుష్క వే । దాంతమేల
భూతదయలేని ధర్మవి । స్ఫూర్తియేల
నిన్ను భక్తిదలంపని । నిష్ఠయేల
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 63

సీ॥ అన్యకామినియన్న । నంటుమామిడిపండు
కల్లయన్నమగల । కండపెళ్ళ
పరధనంబన్నను । బంచకజ్జాయంబు
మోసమన్నను లేత । దోసకాయ
పగలు గల్పించుట । పండుగ భోజనం
బపనిందగూర్చుట । యప్పళంబు
గేలిసేయుటప్రియము । గాలి తాంబూలంబు
పరదూషణంబన్న । పానకంబు
తే॥గీ॥ పరిజలపీడించుటయటన్న । పదర ఫేణి
గాదలంచియుదుష్టులు । కడకువచ్చు
చేటెఱుంగక పాపముల్ । సేయుచుంద్రు
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 64

సీ॥ కైకొన్న ఋణములఁ । గ్రిమతదీర్చెడివార
లున్నారె యిలనూటి । కొక్కరైన
దలిదండ్రులనుభక్తిఁ । గొలుచుచుండెడివార
లున్నారె వేయింటి । కొక్కరైన
నన్నదమ్ములమది । నతిమైత్రిగలవార
లున్నారె పదివేల । కొక్కరైన
పరధనంబులకాస । పడకయుండెడివార
లున్నారె ధరలక్ష । కొక్కరైన
తే॥గీ॥ సర్వభూతంబులనుమది । సమతఁజూచు
యోగులున్నారె భువికోటి । కొక్కరైనఁ
జిత్రమయ్యెను కాల వి । శేషమహిమ
ధరణినుయ్యాలవాడకో । దండరామ । 65

సీ॥ కోర్టులకెక్కియుఁ । గూటసాక్ష్యము లిచ్చు
నీచులెంతయుగణ । నీయులైరి
భ్రూణహత్యలొనర్చు । క్రూరకిరాతకుల్
తత్త్వబోధలొనర్చు । దాంతులైరి
ధర్మంబులెల్లను । దలక్రిందుగాఁజేయు
మూఢులెంతయుజగ । త్పూజ్యులైరి
యప్పులనెగఁగొట్టి । యన్యాయములొనర్చు
పాతకుల్ న్యాయప్ర । వక్తలైరి
తే॥గీ॥ శ్రాద్ధమొనరించునాఁడైన । బ్రహ్మచర్య
విధిఁజరింపనివారిల । విబుధులైరి
చోద్యమయ్యెను గలిచర్య । చూడఁజూడ
ధరణినుయ్యాలవాడకో । దండరామ 66

సీ॥ గణపతిపూజన । క్రమముఁ దెలియని
వారుపురోహితు । లైరి నేఁడు
తిథిచారమైనను । తెలియఁజెప్పఁగలేని
వారిలజ్యోతిష్కు । లైరి నేఁడు
పిప్పలిగుణమైన । జెప్పఁగఁ దెలియని
వారువైద్యోత్తంసు । లైరి నేఁడు
గణయతిప్రాసల । క్షణమైనఁ దెలియని
వారుకవిశ్రేష్ఠు । లైరి నేఁడు
తే॥గీ॥ ధర్మశాస్త్రిస్వరూపప । దతి దెలియని
వాడు శాసన నిర్మాత । లైరి నేఁడు
ఏమి చెప్పుదు కలికాల । మిట్లు చెలఁగె
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 67

సీ॥ అన్నదమ్ములు తమ । యల్పధనంబుకై
కొట్లాడి కొట్లాడి । కోర్టుకెక్కి
వైరంబులను బూని । యూరిపెద్దల మాట
వినక భూముల నెల్ల । బీళ్లు పెట్టి
పనిపాటలను మాని । ధనమెల్ల కోర్టుఖ
ర్చులకు వకీళ్ళకు । సెలవు చేసి
మోటర్ల నెక్కియు । బూటకూళ్ళను దని
విడువకెల్లైనన । పీళ్ళు చేసి
తే॥గీ॥ యలిగి హైకోర్టుదాకవ్యా । జ్యంబులాడి
గెలుచువారోడువారుఫ । కీరులైరి
యేమిదుష్కాలమనిదీని । నెన్నవలయు
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 68

సీ॥ ప్రజలబిడ్డలరీతి । పరిపాలన మొనర్చు
రాజులెంతయుపోత । రాజులైరి
ధర్మమార్గంబులఁ । దగవులఁదీర్చెడి
పెద్దలన్ననుగంగి । రెద్దులైరి
రణరంగములయందు । ప్రాణాలకుఁదెగించి
పోరుశూరులు మేక । పోతులైరి
నీతిధర్మంబుల । నిరతంబుబోధించు
పండితుల్ ముండల । మిండలైరి
తే॥గీ॥ ఆత్మధర్మసముద్ధర । నైకదీక్ష
పేరుఁజెందినధీరులు । భీరులైరి
తెల్పవశమానె కలిచర్య । దేవదేవ
ధరణినుయ్యాలవాడకో । దండరామ । 69

సీ॥ కలిమినొప్పెడిభూమి । కఱవులకిరవయ్యె
సత్యనావృష్ట్యాదు । లధికమయ్యె
వేదవేదాంతాది । విద్యలల్పములయ్యె
బానిసవిద్యలు । ప్రబలమయ్యెఁ
కులధర్మములవెల్ల । గుట్టలపాలయ్యె
దారిద్ర్యపీడలు । దట్టమయ్యె
గనివిననట్టిరో । గంబులుఁదరుచయ్యె
సుఖజీవనంబులు । శూన్యమయ్యెఁ
తే॥గీ॥ గల్లనిజమయ్యె సత్యంబు । చెల్లదయ్యె
తల్లిముల్లయ్యె దైవంబు । బల్లెమయ్యె
చూడఁగలిమాయ నేఁడతి । చోద్యమయ్యె
ధరణినుయ్యాలవాడకో । దండరామ । 70

సీ॥ ధనవంతులకును సం । తానంబు కలవయ్యె
పేదకుం బుట్టెడు । పిల్లలైరి
ఘనదాతలకొకింత । ధనము లేదయ్యెను
పరమలోభులు దరిద్ర । భరితులైరి
సన్మార్గపరులకు । సౌఖ్యంబు సున్నయ్యె
నతిదురాత్మకులుసు । ఖాఢ్యులైరి
ఘనపండితాళికి । గౌరవంబరుదయ్యె
నీచులెంతయుపూజ । నీయులైరి
తే॥గీ॥ సత్యవంతుని మాటకు । జయముకల్ల
యనృతవంతున కెందుజ । యంబుగొల్ల
కటకటా యేమిచెప్పుదుఁ । గాలమహిమ
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 71

సీ॥ సత్యవంతుండైన । సన్మార్గపరుఁడైన
విద్వాంసుఁడైన వి । వేకియైన
న్యాయవర్తనుఁడైన । నతిసమర్థుండైన
పరసాత్వుఁడైనను । సభ్యుడైన
కులధర్మపరుఁడైన । గుణవంతుడైనను
దాంతుఁడైనను, మహా । దారుడైన
దయగలవాఁడైన । తత్వజ్ఞుఁడైనను
ధీరుడైనను, శౌర్య । శూరుడైన
తే॥గీ॥ బీదవాఁడైన చోనదు । పీనుగంబ్రి
శ్రీవిహీను నిమాటలుఁ । చెల్లవయ్యె
గనఁగఁగడుఁ చోద్యమయ్యెను । గాలమహిమ
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 72

సీ॥ బీదలకించుకైన | బిచ్చంబు వెట్టక
కడుపారఁ దమయింటఁ | గుడువఁబోక
యిల్లాలిఁ బిల్లల | నేనియు దిననీక
గట్టిగుడ్డలనైన | గట్టనీక
తగుబంధుమిత్రుల | దరిజేరనీయక
పెద్దగా దీపంబుఁ | బెట్టఁబోక
పుణ్యమ్ముఁ నార్జింప | బొట్టైన నొసగక
చేధనంబింతైనఁ | జెల్లనీక
తే॥గీ॥ నిత్యమెంతయు ధనకాంక్ష | నిదురవోక
రేఁబవళ్ళును బలుమారు | లెక్కపెట్టు
మనుజపశువుల కేలధ | ర్మములగోల
ధరణినుయ్యాలవాడ శ్రీ | దండరామ॥ 73

సీ॥ అతిపాతకుల చేత | యమలోకమందలి
నరకంబులెల్లగ్రి | క్కిరిసిపోయె
చిత్రగుప్తుని వ్రాతఁ | జెలఁగు దుష్కృతముల
లెక్కబుక్కవచోటు | లేకపోయె
పాపులఁ బీడింపు | పనిప్రవర్తించెడి
యమకింకరుల పని | యధికమయ్యె
కాలునికైనను | గనివిని యెఱుఁగని
దురితులశిక్షింపఁ | దోచదయ్యె
తే॥గీ॥ జగతి సుకృతము నేఁడతి | స్వల్పమగుటఁ
బుణ్యలోకంబులెన్నియో | మూతవడియె
కాలగతి యిట్టిదని చెప్ప | గావశంబె
ధరణినుయ్యాలవాడ శ్రీ | దండరామా॥ 74

సీ॥ శారదాశాసన । సంస్కారమునబాల్య
పరిణయ పద్ధతుల్ । పాఱవడియె
వరసనాతనధర్మ । పరులబ్బురంబంద
విధవావివాహముల్ । వెల్లివిరిసె
పరమపవిత్రదాం । పత్యధర్మంబుల
మూలసూత్రంబులు । మూలఁడాగె
పశువులబేరంబు । వలెవధూవరులకై
బేరంబులెన్నియో । పెంపుఁజెందె
తే॥గీ॥ నార్యధర్మంబులన్నియు । నడఁగఁజేరె
జగతివర్ణాశ్రమంబులు । సన్నమయ్యె
నకటయీపాడు నవనాగ । రికతఁజెలఁగె
ధరణినయ్యలవాడకో । దండరామ ॥ 75

సీ॥ జనకుఁడుస్మార్తుండు । జననిమధ్వులబిడ్డ
కొడుకుశ్రీవైష్ణవ । కులమువాఁడు
తాతగణాచారి । తమ్ముఁడుక్రైస్తవుం
డన్నమహమ్మదీ । యావలంబి
మామలింగాయతి । మనుమఁడునాయరు
బావగారిదిశెట్టి । బలిజకులము
మాతామహుఁడార్య । మతసాంప్రదాయుండు
బ్రాహ్మమతస్థుండు । బావమఱది
తే॥గీ॥ యొకకుటుంబమునఁజూడ । బెక్కుగతుల
కులమతంబులు నేఁడుసం । కులములయ్యె
కరముభిన్నమయ్యెను । కాలమహిమ
ధరణినయ్యలవాడకో । దండరామ ॥ 76

సీ॥ పరమసాత్త్వికబుద్ధి । బలముగల్గినవారు
బ్రాహ్మణులనఁగ । నేర్పడిరితొల్లి,
శాహులౌ క్షత్రియురజో । భావంబుగలవారు
క్షత్రియులనఁగ వి । ఖ్యాతిఁగనిరి
కనురజస్తమములు । గలకార్యదక్షులు
క్షితిని వైశ్యులుగబ్ర । సిద్ధులైరి
సేవానిరతితమో । భావంబుగలవారు
పరగశూద్రులటంచు । బల్కఁబడిరి
తే॥గీ॥ సహజవృత్తులవీడిన । జాతులందుఁ
జూడబ్రాహ్మణులెవ్వరో । శూద్రులెవరొ
నిర్ణయింపఁగవశమోనె । నేడుజగతి
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 77

సీ॥ పురుషసూక్తముదృశ్య । భువనంబునెల్లను
పరమేశ్వరస్వరూ । పంబటంచు
బ్రాహ్మణుండుముఖంబు । బాహుయుగ్మమురాజు
వైశ్యుఁడూరుయుగంబు । పదయుగంబు
శూద్రుండనివచించెఁ । జూడఁగనందులో
హెచ్చుతగ్గులకుతా । వెందునున్న
దంగంబులెల్లన । న్యోన్యసహాయంబు
లైతమవృత్తుల । నాచరింప
తే॥గీ॥ నేమమొదవునుగాదేని । చేటుగల్గుఁ
దత్త్వమరయక కులవృత్తి । ధర్మములను
వీడిజగమెల్లనేఁడతి । పీడనొందె
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 7౮

సీ॥ క్షితినెల్లనావరిం । చినసముద్రమునందు
బహుముఖంబులనదుల్ । పఱువిధమున
యానందమయపర । మాత్మ తేజమునందు
జంతుసంతతి తెక్కు । చందములను
మతధర్మనిర్ణీత । మార్గమ్ములంజని
డిరిఁ జేరితన్మయ । త్వంబునొందు
పలుత్రోవలైయైన । బరమార్థమొక్కటే
యనుటయందలిరహ । స్యార్థమనుచు
తే॥గీ॥ జాటిచెప్పిరి పెద్దలీ । జాడఁబోక
వాదభేదముల్ బెంచిమ । ర్యాదడించి
తగవొనర్చినముక్తిప । దంబుగలదె
ధరణిసుయ్యాలవాడ కో । దండరామ॥ 79

సీ॥ హిందూమతమహింస । యే శ్రేష్ఠమనిచెప్పె
నిస్లామ్మతముభూతి । హితమె తెల్పె
క్రైస్తవమతమురు । కారుణ్యమెవచించె
బౌద్ధాదిమతములు । బల్కెకృపను
మహిలోనమతముల । మర్మములన్నియునుఁగూడి
ప్రేమసూత్రమునందె । పేరుచెందె
మతసత్యమరసిన । మనుజులకు క్రూరమౌ
పరపీడమునకుఁ । బొల్పదుదురె
తే॥గీ॥ యొకరమతమనిబాహ్యచి । హ్నములఁదాల్చి
నిర్దయస్వాంతులై మత । నిష్ఠయనుచు
హింసలొనరింపధర్మమీ । మాంసయెడ
ధరణిసుయ్యాలవాడ కో । దండరామ॥ 80

సీ॥ సర్వభూతంబుల । సమతఁజూచెడివారు
కౌపీనమాత్రులై । గ్రాలువారు
పంచేంద్రియంబుల । బలమడంచినవారు
దివ్యతత్వములబో । ధించువారు
సుఖదుఃఖముల కాత్మ । చోటొసంగనివారు
ఘనతపోమహిమలఁ । దనరువార
లాత్మలాభంబుల । కాసఁజెందనివారు
ధర్మరక్షణమాత్మ । దలఁచువారు
తే॥గీ॥ విమలమతులైన మన్వాది । విబుధవరులు
శాస్త్రహితంబుగ వ్రాసిన । స్మృతులు జగతి
నప్రమాణంబులందురే । మందునింక
ధరణిను య్యాలవాడలో । దండరామ ॥ 31

సీ॥ ప్రభుసమ్మితములనఁ । బరగు వేదములందు
గలయర్థ మెల్లలో । కమునఁ దెలుప
స్మృతులురచించిరి । శాస్త్రమొనర్చి సర్వ
సముఁలౌ మహర్షులు । సత్యబుద్ధి
నందలి తాత్పర్య । మవబోధ మొనరింప
భారతంబును వ్రాసె । వ్యాసమౌని
యదియె పంచమవేద । మనఁజెలంగెను ధర్మ
మలరఁబెక్కుపురాణ । ములలిఖించె
తే॥గీ॥ వేదవేదాంతసారమై । వెలసెగీత
యట్టిశాస్త్రప్రమాణంబు । లన్నృతమనిన
నింక ధర్మప్రమాణంబు । లేవొ జగతి
ధరణి నుయ్యాలవాడలో । దండరామ 32

సీ॥ దేహంబుగాలిచేఁ । దరుగుచునాడుచు
నేలఁగూలుచునుండు । గాలిపడగ
సంపదగన్గొన । సంభవించినశించు
నిల్కడలేనట్టి । నీటిబుగ్గ
నిజకుటుంబముజూడ । నిఖిలజనంబులు
రహినెక్కిదిగుచుండు । రైలుబండి
సంసారసుఖములా । సలఁగొల్పిబ్రమయించి
యింతలోమాయమౌ । నెండమావు
తే॥గీ॥ లరయుజగమెల్లస్వప్నతు । ల్యంబుగాదె
యేమిసీమాయయోగాని । యిట్టిదనుచు
దెలియగారాదుబుద్ధిసుం । తుంకునైన
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ ౨౩

సీ॥ చలనంబులేకని । ర్మలముగానుండిన
జలమందువస్తువు । దెలియునట్లు
మనమునిశ్చలముని । ర్మలముగానుండిన
బ్రత్యక్షమగునందు । బ్రహ్మమూర్తి
యమనియమాదియో । గాభ్యాసమునగాని
చిత్తంబునిశ్చల । స్థితినిగనదు
సద్గురుసేవించి । శ్రవణమొందినగాని
నిర్మలమైబుద్ధి । నెగడదండ్రు
తె॥గీ॥ కర్మవిజ్ఞానభక్తియో । గములలోన
భక్తియోగంబుకడుసుల । భంబటందు
రైననీదయలేకని । న్నరయవశమె
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ ౨౪

సీ॥ పిండాండమందెబ్రి । హ్మాండంబిమిడియుండు
విత్తనంబునచెట్టు । వెలసినట్లు
మేరుపర్వతమన । మేనివీణాదండ
మరయంగశిఖరంబు । శిరముచూవె
భూర్భువస్స్వర్గాది । భువనంబులనసప్త
చక్రిముల్పైసహ । స్రించక్రి
మదిసత్యలోకంబు । హంసస్వరూపివై
పద్మాసనస్థితి । బరగునిన్న
తే॥గీ॥ సూర్యచంద్రాగ్నినాడులు । చుట్టితిరుగు
జ్ఞానవాహినిసదులచేఁ । గరముచెల్గు
విశ్వమూర్తిగనిన్నుభా । వింతునయ్య
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ ౮౫

సీ॥ తనువులులాంతరల్ । తన్మధ్యమునవెల్గు
దీపంబువలెనాత్మ । దేజరిల్లు
నద్దంబులనుబోలి । యమరియుండునుమాయ
జ్ఞానంబుతైలంబు । గాఁజెలంగు
వెలుఁగొక్కటేయైన । పలురకమ్ములకాంతి
దనరారురంగుట । ద్దములఁబట్టి
అలాంతరలువర్నియ్యు । లైపప్పడీకాంతి
యాదితేజంబులో । నంతరించు
తే॥గీ॥ జ్ఞానులదిగాంచిమాయను । లోనుగాక
నిష్కళంకాత్మనంతట । నిండియున్న
నిన్నెరుంగుదురన్యులు । నేరరింత
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ ౮౬

సీ॥ రథము శరీరంబు । రథికుండు జీవాత్మ
మనము సారథి బుద్ధి । మార్గదర్శి
భావింప చక్రముల్ । దైవపౌరుషశక్తు
లశ్వముల్ పంచేంద్రి । యములె తలప
యమనియమాదియో । గములె పగ్గంబులు
రాజయోగమె మేలి । రాచబాట
కామాదిదుష్టత । స్కరబాధలను మాన్ప
శ్రవణాదులే తగు । సాధనములు

తే॥గీ॥ పూని యీగతి జని బ్రహ్మ । మూర్తివైన
నిన్నుఁ జేరి సుఖింతురు । నిర్మలాత్ము
లన్యులకు నిన్నుఁ జేరంగ । నగునె దేవ
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 87

సీ॥ పరగ జీవుఁడు బొందు । పదియవస్థలె పది
యుపకారములటందు । రాత్మవిదులు
మత్స్యకూర్మత్వముల్ । మరి గర్భగోళమం
దవలవరాహత్వ । మర్భకదశ
బాలుఁడై నరసింహ । భావంబునొందును
వామనత్వంబందు । వటువుగాగ
గార్హస్థ్యపటిమను । గతుఁల మూటఁ జెలంగు
గ్రుణతరామావతా । రములు మూడు

తే॥గీ॥ పరమబౌద్ధతగను వన । ప్రస్థుఁడగుచుఁ
గడఁగి సన్యాసితఁ బొంది । కల్కిభావ
మొందు విజ్ఞాన మొందుచుఁ । జెందు నిన్ను
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 88

సీ॥ కర్మయోగమునందు । గలరహస్యములెల్ల
హరివివస్వంతున । కటవచించె
మనువుకాతఁడుదెల్ప । మహితశాస్త్రమువ్రాసె
నతఁడదియేమను । స్మృతిగనెగడె
శాస్త్రప్రమాణంబు । సత్యంబనియెగీత
జగతికార్యాకార్య । సంశయముల
సప్తగీతోక్తికి । సద్గీతలువ్రాసి
మన్వాదిశాస్త్రముల్ । మంటఁగలిపి
తే॥గీ॥ సత్యమరయకసంఘ సం । స్కారమనుచు
భీతియిసుమంతయునులేక । విచ్చలవిడి
కరమకృత్యములనుజేయ । గడగిరిప్డు
ధరణినయ్యలవాడకో । దండరామ ॥ 89

సీ॥ సంసారమెల్ల బ్ర । చ్ఛన్నమౌచెరసాల
మమకారమెల్లను । మాయగుంట
పంచేంద్రియంబులు । పొంచిమ్రింగెడిపుఁగల్
విషయభోగంబులు । విషఘుటికలు
కామంబుక్రూర దు । ష్కృతకాలసర్పంబు
కోపమెంతయుఁబోరి । గోనెడిమిత్తి
గర్వంబుదరికోని । కాల్చెడికార్చిచ్చు
కరముమోహంబెల్ల । కాళరాత్రి
తే॥గీ॥ యాత్మవిజ్ఞానమింతైన । నరయలేకఁ
జిక్కుబడితినినాకిక । దిక్కునీవ
కరుణఁబ్రోవుమునీకటా । క్షంబొసంగి
ధరణినయ్యలవాడకో । దండరామ ॥ 90

సీ॥ జగతినపారమా । సంసారమేలంక
కామాదిగణమె రా । క్షసచయంబు
దశవిధేంద్రియములు । దనరుచుండుమనంబె
దనుజేశ్వరుండగు । దశముఖుండు
బుద్ధిసీతాదేవి । మోహాంధుఁడౌచుఁద
న్నరికట్టుగావణు । నణచివేఁతు
నాత్మధ్యానించెఁద । దాజ్ఞఁబ్రాణాయామ
భవమూర్తియగువాయు । పట్టికరిసి
తే॥గీ॥ లంకఁగాలిచిరక్షోబ । లంబుఁజిదిమి
వానిజూఁపగనీచేత । వాఁడుగూడెసె
పట్టినిచరితంబె రా । మాయణంబు
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 91

సీ॥ సంసారమెల్లను । జల్పపందరిఅచ్చు
కూటంబుభార్యయు । గొడుకుఁదండ్రి
యన్నలుదమ్ములు । నాప్తవర్గంబులు
తమతమపనులకై । దరలివచ్చి
గుమిగూడిసఖ్యంబు । కొంతకాలముచూపి
యవసరంబులఁబట్టి । యరుగుచుండ
నాభార్యనాబిడ్డ । నాబంధువులటంచు
మమకారకూపని । మగ్నులగుచు
తే॥గీ॥ కర్మయోగరహస్యంబుఁ । గానలేక
చిక్కుచెలికేజగమెల్లఁ । జిక్కువడియె
దేవనీమాయని సుమంత । దెలియవశమె
ధరణినుయ్యాలవాడకో దండరామ ॥ 92

సీ॥ నారికేళఫలంబు । నఁజెలంగుకొబ్బెర
వలె మాయచేఁగప్ప । బడినయాత్మ
మూర్తి వౌనిక గన । నేర్తురేమూఢులు
ప్రాక్తనసుకృతంబు । ప్రాపుగాఁగ
గురుబోధమనియెడి । కొడవలిచేఁబూని
యల్లిబిల్లిగపైన । నల్లుకొన్న
సంసారమనెడిని । స్సారమాపీచును
ముక్కముక్కలుగాఁగఁ । జెక్కివైచి
తే॥గీ॥ కర్మవిజ్ఞానభక్తియో । గమ్ములనెడి
కనులచేఁగాంచి మాయయఁ । గప్పుచిప్ప
గొట్టుయోగులు పొందఁగ । లుదురుగాక
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 93

సీ॥ మండుచుండెడియగ్ని । కుండముల్ పంచేంద్రి
యంబులోజ్వాలవిష । యాళిరుందు
వ్రేల్చుచుండుకోలంది । వృద్ధియౌజ్వాలనుండు
నాల్కలార్పునుగాని । నవసిపోఁడు
యంతమెరుంగని । యభిలాషలనదీర్పఁ
జాలకదుఃఖ సం । సారుఁడగుచు
పరులనుహింసించి । దురితంబులొనరించి
జనుఁడవివేకియై । సంతతంబు
తే॥గీ॥ పుట్టిగిట్టుచదుర్గతుల్ । బొందుచుండు
కర్మయోగరహస్యంబుఁ । గనివిరక్తి
బడసివేదాంతిగనుచుండు । పరమశాంతి
ధరణినుయ్యాలవాడకో దండరామ॥ 94

సీ॥ జగము నాటకశాల । సర్వభూతంబులు
వేషముల్, తెరమాయ । వేదవేద్య
యంత్రముల్ కల్పంబు । లాద్యంతవిరహిత
నవరసభరితమీ । నాటకంబు
సూత్రధారుఁడవీవు । సూచించువైఖరి
వేషంబులెన్నియో । వేయుచుంటి
మదమత్సరములఁ । దన్మయుఁడనై యౌచిత్య
మరయ లేకీయాట । లాడుచుంటి
తే॥గీ॥ గాసిఁజెందితిఁ నికనైన । వాసుదేవ
కరుణమీరఁగ నన్నుఁబ్రి । కృష్ణునుఁజేర్చి
సంతతానందముక్తినో । సంగవయ్య
ధరణిసుతయ్యలవాడ కో । దండరామ 95

సీ॥ దారిగానక యొసం । సారాటవినిఁబడి
దిక్కుదోఁచక నేను । దిరుగుచుండ
బలవంతులైనట్టి । పంచేంద్రియంబులన్
ముచ్చులు వెన్నాడి । ముట్టడించి
విజ్ఞానధనమెల్ల । విషువ కెంతయు దోచి
కడఁకనిషణమను । గర్తమందు
బడద్రోసిరిట్టియా । పత్కాలమెఱఁగియు
రోష కామ క్రోధ । లోభములను
తే॥గీ॥ శత్రువుల్ తమబలగంబు । నందడింప
వచ్చిమిక్కిలి బాధింప । జొచ్చిరకట
దిక్కునీవగదా ప్రోవ । దేవదేవ
ధరణిసుతయ్యలవాడ కో । దండరామ । 96

సీ॥ శరణాగతత్రాణ । బిరుదంబునీకేల
శరణాగతునినన్ను । సాకకున్న
దీనరక్షాదక్ష । దీక్షనీకేటికి
దీనునినన్బ్రోవఁ । బూనకున్న
ఆర్తజనావనఁ । బను పేరునీకేల
ప్రబలమహానాయార్తిఁ । బాపకున్న
దాసపోషకసము । ద్యత్కీర్తినీకేల
దాసునినన్నునో । దార్పకున్న
తే॥గీ॥ భక్తవత్సలయనినిన్నుఁ । బలుకనేల
భక్తినినుఁగొల్చునన్నుఁ । గాపాడకున్న
గడఁగినన్నేలనింతయూ । గడమదేల
ధరణినుయ్యాలవాడకో । దండరామ॥ 97

సీ॥ రామ మహాసుగుణాక । రామ దారిద్ర్యభీక
రామ హీరాజాతాభి । రామ బ్రోవ
రామ హితప్రియా । రామ ముదముఁజూడ
రామ నీపితభాక । రామహీశ్వ
రామ నసిజసుంద । రామ సుకుల శేఖ
రామణిసగితమహా । రామ నోహ
రామరుమారేల । రామరుదవనాద
రామ రుత్సుతవిహా । రామ నోష్ణ
తే॥గీ॥ రామ మునిభక్తజనశుభా । రామ విద్వ
రామ హేమాద్రిదిశేశ్రియసక । రామహజ్ఞ
రామరణజన్మదుఃఖపి । రామ మొసగ
ధరణినుయ్యాలవాడకో । దండరామ ॥ 98

సీ॥ అరయగ శాలివా । హనశకాబ్దంబులు
షట్పంచగజచంద్ర । సంఖ్యలగును
నరయగు శ్రీభావ । సంవత్సరంబునం
మధుమాససితపక్ష । నవమియందు
శనివాసరంబున । జరుగుపునర్వసు
నక్షత్రకటక ల । గ్నంబునందు
సద్భక్తినీపద్య । శతకమర్పించితి
బాలకావ్యక్త సం । భాషణంబు
తే॥గీ॥ తండ్రి శ్రీనంద మొసంగదే । తప్పులున్న
కడకుద్రోయక యాంతృతి । కరుణగొనియు
శాశ్వతానంద సిద్ధినో । సంగవయ్య
ధరణినుయ్యాలవాడ కో । దండరామ ॥ 99

సీ॥ సకలచరాచర । జగములన్నియునీవ
గ్రహతారకాగణా । కారమీవ
వాసుకిప్రభృతి స । ర్పప్రకాండమునీవ
తార్క్ష్యాదిపక్షి సం । తతియునీవ
పనగనశ్వద్ధాది । పాదపౌఘమునీవ
కపిలాదిసిద్ధ సం । ఘంబునీవ
సంవత్సరర్తు మా । సదినాదులైననీవ
జ్ఞాతయు జ్ఞేయంబు । జ్ఞానమీవ
తే॥గీ॥ సర్వభూతాశయస్థిత । స్వామివీవ
క్షరమునీవ యెఱుంగ న । క్షరమునీవ
నిఖిలమునునీవ పరమేశ । నేమునీవ
ధరణినుయ్యాలవాడకో దండరామ ॥ 100